క్లుప్తంగా

మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న తిరుపతి, తదితరులు

చిగురుమామిడి: రాష్ట్రంలో యాంటీ నార్కొటిక్స్ బ్యూరోని బలోపేతం చేసి మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం–సమాజాన్ని కాపాడుదాం అనే నినాదంతో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ డ్రగ్స్ వినియోగం తగ్గడంలేదని, సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిలక్‌నాయక్ గోపీ, వంశీచందర్, చందు సహిక్‌పాషా, రాజేందర్ పలువురు పాల్గొన్నారు.

'రాజకీయ లబ్ధి కోసమే నిర్మాణ పనుల అడ్డగింత'

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో పురాతన దేవాలయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామానికి చెందిన దాతల సహకారాలతో ఆలయాల పునఃనిర్మాణం చేస్తుంటే తాజా మాజీ సర్పంచ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, ఆమె భర్త వెంకట్రామ్‌రెడ్డి శ్రీహనుమాన్ ఆలయ నిర్మాణం పనులు అడ్డుకుంటున్నారని దేవాలయాల పునఃనిర్మాణం కమిటీ సభ్యులు మంగళవారం పాత్రికేయుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలను పూర్వ స్థలంలోనే నిర్మిస్తున్నప్పటికీ, అడ్డుకోవడంతో పాటు అధికారులు, రాజకీయ నాయకులతో ఒత్తిళ్లు చేయిస్తూ, పనులు ఆగేలా చేస్తున్నారని, కమిటీ పోలీసులకు ఫిర్యాదులు చేస్తూ అక్రమ కేసులు నమోదు చే యిస్తున్నారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలయాల నిర్మాణానికి సహకరించకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పనులు ప్రారంభిస్తే అధికారులు బెదిరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. సమావేశంలో కమిటీ సభ్యులు నేరెల్ల అంజయ్యగౌడ్, ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, పాపిరెడ్డి, క్లోం అంజయ్య, ఏగోలపు మల్లేశం, కొంరయ్య, కాసారపు పర్శరాంగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, సీతారాంరెడ్డి, మల్లేశం, కొలిపాక మల్లయ్య, కచ్చు లింగయ్య, పైండ్ల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన కల్లూరి కొమురమ్మ(55) హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందినట్లు ఏఎస్సై సుధాకర్ తెలిపారు. ఈ నెల11న రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్న కొమురమ్మను అంబాల్‌పూర్ గ్రామానికి చెందిన కస్తూరి రాజు బైక్‌తో ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించ చికిత్స పొందుతూ మృతిచెందిందని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేశామన్నారు.

సెల్‌ఫోన్లు అందజేత

శంకరపట్నం: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఎస్సై రవి బాధితులకు అందజేశారు. మండలంలోని కొత్తగట్టు,ముత్తారంకు చెందిన నూనె వెంకటేశ్, మహేందర్ సెల్‌ఫోన్లు పోగొట్టుకోగా బాధితుల ఫిర్యాదుతో మొబైల్స్ కనుక్కొని స్వాధీనం చేసుకొని అందించామన్నారు.

నిధుల కేటాయింపుపై హర్షం

జమ్మికుంట: గురుకుల పాఠశాలలకు పక్కా భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని ప్రకటించడం పట్ల టీజీపీఏ (తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాలకు పక్కా భవనాలతో విద్యార్థులకు మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందుతుందని, సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టీజీపీఏ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

స్వీట్లు పంపిణీ, అన్నదానం



జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో పట్టణానికి చెందిన మహంతి షా మార్ట్ కూతురు మహంతి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు, నిర్వాహకుడు సూత్రపు బుచ్చిరాములు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వారసంత... తీరదు చింత

- గ్రామాల్లో రోడ్లపైనే నిర్వహణ
- ప్రమాదాలు చోటుచేసుకుంటున్న వైనం
- ప్లాట్‌ఫాంలు నిర్మించాలని వేడుకోలు
- పట్టించుకోని అధికారులు



కేశవపట్నంలో బురద నేలపై నిర్వహిస్తున్న వారసంత

శంకరపట్నం: గ్రామాల్లో నిర్వహిస్తున్న వారసంతల్లో చిరువ్యాపారులు, రైతులు కూరగాయలు విక్రయిస్తున్నారు. అయితే రోడ్లపైనే నిర్వహిస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక వర్షాకాలంలో నానా తంటాలు పడుతున్నారు. ప్లాట్‌ఫామ్‌లు లేకపోవడంతో నేలపైనే కూర్చొని విక్రయాలు చేస్తున్నారు.ఐ మండలంలోని కేశవపట్నం, తాడికల్, ఆముదాలపల్లి, తదితర గ్రామాల్లో వారసంతలు కొనసాగుతాయి. కేశవపట్నంలో సోమవారం, తాడికల్‌లో శుక్రవారం, ఆముదాలపల్లిలో ఆదివారం వారసంత జరుగుతుంది. కేశవపట్నంలో నిర్వహించే వారసంతకు ప్రభుత్వం స్థలం కేటాయించగా రైతుబజార్ ఏర్పాటు చేశారు. ఇక్కడ కూరగాయలతోపాటు దుస్తులు, పండ్లు, ఇతర వస్తువులు అమ్ముతారు. ప్రణాళికలేకుండా రైతు బజార్ నిర్మించారని అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించలేదు. కొన్ని గ్రామాల్లో స్థలం కేటాయించ కపోవడంతో ప్రధాన కూడళ్లు, రోడ్డుపైనే నిర్వహణ సాగుతోంది. ఇటీవల ఆముదాలపల్లి వారసంతలో ఓ వ్యక్తి కూరగాయలు కొనుగోలు చేస్తుండగా బైక్ ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. చిరువ్యాపారులు వానాకాలంలో బురదపై పరదాలు పరిచి అమ్మకాలు చేస్తున్నారు. వేసవిలో ఎండ, దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో రైతు బజార్లు నిర్మించాలని సంకల్పించగా ఆ దిశగా చర్యలు ముందుకుసాగడం లేదు. మరోవైపు అధికారుల నిర్లక్ష్యం, స్థలాల కొరతతో గ్రామాల్లో రైతుబజార్లు ఏర్పాటుకు నోచుకోవడంలేదు.గ్రామాల్లో రెవెన్యూ అధికారులు స్థలం కేటాంచడ లేదు. తాడికల్‌లో ఈజీఎస్ నుంచి నిధులు మంజూరైనప్పటికీ ఇంతవరకు పనులు ముందుకుసాగింది లేదు.

స్థలం కేటాయిస్తే నిధులు మంజూరు



గ్రామాల్లో వారసంతల కోసం రెవెన్యూ అధికారులు స్థలం కేటాయిస్తే ఈజీఎస్ నుంచి నిధుల మంజూరునకు ప్రతిపాదనలు పంపిస్తాము. కేశవపట్నం, తాడికల్‌లో మంజూరు చేయించాం. కేశవపట్నంలో నిర్మించినప్పటికీ ప్రారంభానికి నోచుకోవడం లేదు. తాడికల్‌లో పనులు చేపట్టలేదు. – శారద, ఏపీవో

పార్టీ కోసం కష్టపడేవారికి గుర్తింపు

మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ



మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్: పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలు నియామకం కాగా, మంగళవారం నూతన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు ఎల్ఎండీలోని ప్రజాభవన్‌లో నియామక ఉత్తర్వులు అందించారు. నూతన పాలకవర్గ సభ్యులకు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేడు పదవులు దక్కాయని తెలిపారు. ఇప్పుడు అవకాశం రాని నాయకులు, కార్యకర్తలకు రాబోయే రోజుల్లో ఇతర నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కలిపిస్తామని తెలిపారు. నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పులి కృష్ణ

గన్నేరువరం: గన్నేరువరం, బెజ్జంకి ఉమ్మడి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పులి కృష్ణ నియామకమయ్యారు. ఎమ్మెల్యే మంగళవారం క్యాంపు కార్యాలయంలో నియామకపత్రాలు అందించారు. న్యాలపట్ల కనుకయ్య(గునుకులకొండాపూర్), మాతంగి అనిల్, నల్లా చంద్రారెడ్డి(గన్నేరువరం), చాడ మౌనిక(గుండ్లపల్లి), ఒడ్నాల నర్సయ్య(మైలారం) డైరెక్టర్లుగా నియామకమయ్యారు. నూతన కమిటీ సభ్యులు హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, డీసీసీ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రైనీ ఐఏఎస్‌కు సన్మానం



నందాల సాయికిరణ్‌ను సన్మానిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన ట్రైనీ ఐఏఎస్ నందాల సాయికిరణ్‌ను కరీంనగర్‌లోని మహాశక్తి దేవాలయంలో మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సన్మానించారు. ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉప్పు రాంకిషన్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కాడె నర్సింగం, రుద్ర నితీష్, చైతన్య, రాంచందర్‌రావు, మల్లేశం పలువురు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



పతకం, ప్రశంసా పత్రం అందిస్తున్న ప్రిన్సిపాల్

హుజూరాబాద్: కరీంనగర్‌లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి స్కూల్ విద్యార్థిని హుమేరా తస్నీమ్ బంగారు పతకం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గీతా షాజు తెలిపారు. ఈ సందర్భంగా కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినిని డైరెక్టర్లు షాజు థామస్, నూకల శ్రీనివాస్‌రావు, గంద్ర సుధాకర్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్ అభినందించారు.

ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తా..

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: ప్రభుత్వమే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులతో సంబంధం లేకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం అందించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. పట్టణంలో 59 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తానని, హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి షాలినిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్‌రెడ్డి, ముత్యంరాజు, తాళ్లపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి లావణ్యనర్సింహారెడ్డి, కల్లెపల్లి రమాదేవి, నాయకులు మొలుగు పూర్ణచందర్ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి నివాళి



తిమ్మాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



ఇల్లందకుంటలో..

హుజూరాబాద్: ప్రధానిగా, దేశ అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత నేత రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడేలా చేశారని కొనియాడారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

తిమ్మాపూర్: మండలంలో కాంగ్రెస్ నేతలు దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. మన్నెంపెల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామశాఖ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధినేత, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

శంకరపట్నం: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బస్వయ్య, పాపిరెడ్డి, జంపయ్య, రాజయ్య, శ్రీనివాస్, దేవరాజ్, తిరుపతి, వెంకటేశం, షారూఖ్ తదితరులున్నారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేశ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నవభారత నిర్మాతగా అనేక రంగాల్లో అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు రేణుక శివకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

చొప్పదండి: సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానివారి నుంచి చొప్పదండి రైతువేదికలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏవో వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు. అన్ని క్లస్టర్లకు చెందిన రైతుల నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. పదిరోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

బ్యాంకుల నుంచి స్టేట్‌మెంట్లు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ ఇండియన్ బ్యాంక్ నుంచి రూ.2 లక్షల రుణమాఫీ కాని రైతులు మంగళవారం బ్యాంక్‌స్టేట్‌మెంట్లు తీసుకున్నారు. బ్యాంక్‌లో సుమారు 1300పైచిలుకు మంది రైతులు పంట రుణం తీసుకున్నారు. 300మంది రైతులకే మాఫీ అయింది. నాలుగు రోజుల క్రితం కరీంనగర్ –వరంగల్ జాతీయ రహదారిపై రైతులు ఆందోళన చేయగా సమస్య పరిష్కరిస్తానని ఏవో వెంకటేశ్ హామీతో రైతులు ఆందోళన విరమించిన విషయం తెలిసిందే. రైతులు లోన్ స్టేట్‌మెంట్ కాపీలతో కేశవపట్నం రైతువేదికలోని అధికారులను కలిసి వివరాలు తెలుసుకుంటున్నారు. బుధవారం నుంచి రుణమాఫీకాని రైతులు దరఖాస్తులు అందించాలని ఏవో వెంకటేశ్ సూచించారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..

12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు

జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..

12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు





చొప్పదండి: పట్టణంలోని భూపాలపట్నం రోడ్డులో ఏడాదిగా కుక్కల గుంపుతో ఇబ్బంది పడుతున్నాం. వాహనాలపై వెళ్తుండగా వెంబడిస్తూ దాదాపు కరిచినంత పని చేస్తున్నాయి. రోడ్డుపై నడిచివెళ్లలేని పరిస్థితి. మున్సిపల్ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని కోరుతున్నాం. - ఎన్నం మునీందర్, చొప్పదండి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి,
నాగరాజు, మున్సిపల్ కమిషనర్, చొప్పదండి 99492 67882

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 87901 44227

రుణమాఫీపై బీజేపీ నాయకుల ధర్నా



జమ్మికుంటలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు



చిగురుమామిడిలో బీఆర్ఎస్ నాయకులు..

సాక్షినెట్‌వర్క్: మానకొండూర్, హుజూరాబాద్, చొప్పదండి నియోజకవర్గాల్లో మంగళవారం బీజేపీ నాయకులు రైతులతో కలిసి రైతువేదికలు, తహసీల్దార్ కార్యా లయాల ఎదుట ధర్నాలు, రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఆంక్షలు లేకుండా రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందని, రైతులపై కపట ప్రేమ కనబరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు కోతలు పెట్టడం దారుణమన్నారు. ఏక కాలంలో రుణమాఫీ మాట తప్పారన్నారు. కాంగ్రెస్‌పార్టీ రైతులను దగాచేసిందని, అర్హులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. యాభైశాతం మందికి రుణమాఫీ కాలేదని, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పాడని ఆరోపించారు. రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం సంబురాలు జరుపుకుంటుందన్నారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు.

'రైతుల జీవితాలతో చెలగాటం'

చిగురుమామిడి: రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చిగురుమామిడి బస్టాండ్ ఎదుట హుస్నాబాద్–కరీంనగర్ ప్రధాన రహదారిపై రైతులు, బీఆర్ఎస్ నాయకులతో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. ధర్నాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజయ్య, చిగురుమామిడి సింగిల్‌విండో అధ్యక్షుడు జంగ వెంకటరమణారెడ్డి, నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గన్నేరువరం: రుణమాఫీ పూర్తి స్థాయిలో చేసే వరకు రైతుల పక్షాన ఉద్యమిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో మాట్లాడారు. రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు బద్దం తిరుపతిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జీల తిరుపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బద్దం రమణారెడ్డి పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు



జమ్మికుంట: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కార్తీక్

జమ్మికుంట: మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల, సైదాబాద్, మున్సిపల్ పరిధి మోత్కులగూడెం 11వ వార్డులో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. 250 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తనుగుల 6, సైదాబాద్‌లో 8, 11వ వార్డులో 4 మందిని జ్వర పీడితులుగా గుర్తించి, రక్త నమూనాలను వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. వ్యక్తిగత శుభ్రత, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. వైద్యులు కార్తీక, చందన, సంధ్యారాణి, హెల్త్ ఎడ్యూకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ రత్నకుమారి, ఏఎన్ఎం మణెమ్మ, సరళ, హైమావతి, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని కురిక్యాల గ్రామంలో ప్రభుత్వ హోమియో వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ శ్రీవాణి, ఫార్మసిస్టులు సురేశ్, అబ్దుల్‌రజాక్, అరుణ, ఏఎన్ఎం విజయ, మాజీ సర్పంచ్ మేచినేని నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తాడికల్‌లో ఫీవర్ సర్వే

శంకరపట్నం: దోమల వృద్ధితోనే జ్వరాలు వస్తాయని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి శ్రావణ్ అన్నారు. మండలంలోని తాడికల్ గ్రామంలో మంగళవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న వారి ఇంటి పరిసరాలను పరిశీలించారు. నీరు నిల్వ లేకుండా డ్రైడే పాటించాలని సూచించారు. ఫీవర్ సర్వేను డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో చందు పర్యవేక్షించారు. ఉపకేంద్రంలో మందుల నిల్వలను పరిశీలించి జ్వరాలతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేయాలన్నారు.